ఆషాఢతగూ

మాధవపెద్ది సుబ్బలక్ష్మి

గోపాలం ఈలవేసుకొంటూ హుషారుగా ఇంట్లోకి వచ్చాడు. వస్తూనే హాల్లో బల్లమీద ఉన్న కొత్త రేడియోని ఇంతింత కళ్లుచేసి చూస్తూ దగరికి నడిచాడు. ఫిలిప్స్ రేడియో చిన్న సైజుగా కొత్త మోడలు అందంగా ఉంది. సన్నగా ఫిడేలు వాద్యం శ్రావ్యంగా వినవస్తోంది. గోపాలానికేమీ పాలుపోలేదు. వింతగా ఆలోచిస్తూ అలాగే నిలబడిపోయాడు. శ్రీమణి గుమ్మంలో కనబడగానే "హుఁ" అని విసురుగా గదిలోకి వెళ్లిపోయాడు. శ్రీమణి చిరునవ్వు నవ్వుకొంటూ పమిట దోపుకొని వంటింట్లోకి వెళ్లిపోయింది

వంటింట్లో వంటమనిషికి వంట సంగతులు పురమాయిస్తూనే మణి, గోపాలం ఏం చేస్తున్నాడో ఓ కంట కనిపెడుతూనే ఉంది గోపాలానికి ఈ విధంగా కోపం వస్తుందని, దానికి కారణమేమిటో శ్రీమణికి ముందుగానే తెలుసు, అయినా గుట్టుచప్పుడిగా ఏమీ ఎరగనట్లు ఊరుకొంది అసలు విషయం గోపాలమే ఎత్తేవరకు మౌనంగా ఉండదలుచుకొంది.

గోపాలం గబగబ పంట్లాము, షర్టు విప్పి మంచంమీద పారేసి (కోపంలో అవి ఎక్కడ పెట్టాలో మరిచిపోయి) తుండు తీసికొని చరచర దొడ్లోకి వెళ్లి బావిలో నీళ్లు తోడుకొని పోసేసుకోడం మొదలెట్టాడు. రోజూ మణి తోడి ఇస్తూంటే అందుకొని పోసుకోనేఅలవాటు. ఇది కోపం వచ్చిన లక్షణం అన్నమాట. మణి గబగబ వెళ్ళి తోడి ఇవ్వడానికి పూనుకొంది. పెళ్లికొడుకల్లే కొంతసేపు అందుకుని పోసుకొని అంతలో పరధ్యానంలోంచి తెప్పరిలి గబగబ తుడుచుకొని లుంగీ, బనీను వేసుకొని (మణి తీసుకొచ్చి అందివ్వగా) వంటింటి గుమ్మంమీద కూర్చున్నాడు తగాయిదాకి సిద్ధంగా.

"మాటమాత్రం నాతో అనకూడదా? అంత తొందర అని అనుకోలేను లేకపోతే ఇవ్వాళే తెచ్చేవాడిని"

"అసలు కొనే ఉద్దేశం ఉందన్నమాటా మనసులో" అని పకపక నవ్వేసింది మణి గోపాలానికి కోపం ఎక్కువైపోయి ఋంగ మూతి పెట్టేశాడు.

అసలు సంగతి ఇది; పెండ్లయిన సంవత్సరంనించి కూడా ఇద్దరూ చెరోక అకౌంటు పెట్టుకొన్నారు పోస్టాఫీసులో.

"రేడియో కొంటే బాగుంటుందండీ" అంది శ్రీ మణి ఒకనాడు.

"అంత డబ్బా పోగడినట్టుందే" అని అన్నాడు గోపాలం

"అబ్బే నేనేం కాదు, నాదాంతో మంగళసూత్రం తాడు చేయించుకోవాలి ఇంకా డబ్బుకూడాక మీరుకొనకూడదేం? అయినా నా దగ్గర అంత డబ్బెక్కడిదీ, మొన్ననేగా పట్టుచీర కొన్నదీ?" అంది శ్రీమణి

"ఏమో, ఆ సంగతి నాకు తెలీదు నేను మాత్రం కొనదలచుకోలేను ముందు ముందు ఎవరి కవసరమో వాళ్ళే కొంటారు" అని ముసిముసి నవ్వులు నవ్వుకొంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు.

గోపాలానికసలు మనసులో కొనే ఉద్దేశం ఉన్నది. "శ్రీమణి ఇక రెండు మూడు నెలల్లో ఉద్యోగానికి రాజీనామా ఇస్తుంది కదా. పాపాయి పుట్టగానే రేడియో అప్పుడేగా ప్రెజెంటు చేస్తే బాగుంటుంది, తన కాలక్షేపానికి ఒంటరిగావుండే సమయాలలో పనికొస్తుంది," అని అలాగ దబాయించేశాడిప్పుడు

రాత్రి యింటికి రాగానే భోంచేస్తూండగా "పోనెండి మీకంత పట్టుదలగావుంటే నేనే కొంటానులెండి రేపు బ్యాంకునుండి తెచ్చి పెట్టండి మూడొందలూనూ." అన్నది శ్రీమణి

ఇనంతా జరిగి వారమైంది శ్రీమణి డబ్బు తెమ్మని మళ్ళీ అడగనూ లేదూ, గోపాలమూ కిమ్మనలేదు

తీరా ఇవాళ ఇంటికొస్తే ఎదురుగా కొత్త రేడియో శ్రీమణి అంత గుంభనంగా యెందుకు చెయ్యాల్సి వచ్చిందీ పని?" అని గోపాలానికి కోపం గోపాలం సరిగ్గా ఇలాగే ఊహిస్తాడని శ్రీమణికి తెలుసు అందుకే అంత నవ్వు

వంటింట్లోంచి వంటమనిషి రమణమ్మ "అది కాదు బాబూ," అని ఏదో చెప్పబోతూంటే, శ్రీమణీ, గోపాలం, ఇద్దరూ ఒకే సారి "మీ రూరుకోండి, ఏం తెలీదు" అని వారించేశారు. ఆవిడకూ రెండు మూడు నెలలనుంచీ ఇక్కడ పని చేస్తూండటంతో వీళ్ళ గిల్లికజ్జాలు అన్నీ బాగా వంటబట్టినయ్ ఆవిడకూడా నవ్వుకుంటూ తన వంటపనిలోనిమగ్నమయింది వంటింట్లో ఇద్దరూ నవ్వువ్రతం పట్టగా, కోపం తెచ్చిపోయి గోపాలం "హుఁహుఁ" అని అంటూ తన గదిలోకి విసురుగా పోయి మంచంమీదపడుకొని దొర్లాడు.

"అది కాదండీ" అని బతిమాలే ధోరణిలో శ్రీమణి గదిలోకి రాగా "నువ్వేం నాతో మాట్లాడక్కర లేదు, నీకూ నాకూ రైరై" అని గోడవేపు తిరిగి కళ్లు మూసుకున్నాడు మణి నిట్టూరుస్తూ వంటింట్లోకి వచ్చేసింది

"ఈయన కెలాగ నచ్చచెప్పటం, కోపం వస్తే రెండో మాటే వినిపించుకోరు. తన ధోరణి తనదే కాని."

"అబ్బాయి సంగతి నీకు తెలుసుకదమ్మా, ఉన్న సంగతి ఇందాకనే చెప్పేస్తే తీరిపోయేది కదా" అన్నది రమణమ్మ

హాల్లో చెప్పులు విడుస్తున్న చప్పుడువిని గోపాలం తల ఇటు తిప్పి చూశాడు. మామగారు వంటింట్లోకి వెడుతున్నారు.

(54-వ పేజీ చూడండి)

తిమ్మరుసు

(50-వ పేజీ తరువాయి)

బాలుడు రాజముద్రను స్వీకరించ గల డనుకున్నాడు. రాజముద్రను కంబళీలు త్రొక్కక స్వీకరించ మన్నాడు. ఒక క్షణం శూన్యంలోనికి దృష్టి ప్రసరించి బాలుడు గదిని చేరి ఒక్కొక్క కంబళి చుట్టచుట్టి రాజముద్రను పట్టుకుని, తిరిగి వచ్చునపుడు ఒక్కొక్క చుట్ట విప్పి వచ్చాడు. ఆస్థానపండిత పామరులు ఆశ్చర్యమొందారు. రాజు మేరువు పర్వతం లభించినంత ఆనందం పొందాడు. "ఇటువంటి శిష్యులను తయారుచేయండ"ని రాజు ఉపాధ్యాయునికో అగ్రహారం బహుమతిగా యిచ్చాడు. ఆ బాలుడే మంత్రిపదవి స్వీకరించాడు. ఆ బాలు డెవరో తెలుసా? మహాంధ్ర సామ్రాజ్య రథసారథి తిమ్మరుసు. ఆ రాజు గర్భము నుదయించినవాడే మన శ్రీకృష్ణదేవరాయలు. ★

గీర్వాణ భాషాభ్యాసం

(11-వ పేజీ తరువాయి)

నిలబలేకపోయింది. ఒకమారు పుట్టింటివారిని సందర్శించవలెననే మిషతో తన కుమారుని వెంటబెట్టుకొని భరుకచ్ఛదేశ రాజధానికి ప్రయాణమై వెళ్ళిపోయింది.

మలయవతి పుట్టింటికి వెళ్ళిపోగానే ఆ నింద అంతా ఒక్కసారిగా శర్వవర్మ తలపై విరుచుకుపడింది. ప్రతిష్ఠానగర పౌరులందరు గుణాఢ్యుని అరణ్యవాసానికీ, మలయవతి నిర్గమనానికీ శర్వవర్మామాత్యునికుతంత్రాలే కారణమని అతని ననేకవిధాలుగా దుయ్యబట్టారు. కొందరింకా లోతుగా ఆలోచించి వీటన్నింటికీ చక్రవర్తే కారణమన్నారు. ఆంధ్ర శాతవాహన సామ్రాజ్యంలో అధర్మం పెరిగిపోతున్నదనీ అలాంటి విద్రోహులను ఎరగమనీ అన్నారు.

గుణాఢ్యుని ప్రతిష్ఠతో బాటు చక్రవర్తి శర్వవర్మామాత్యులపై పౌరులు చేసే నిందారోపణలు, ఈసడింపులు కూడా బాగా పెచ్చు పెరిగి పోయాయి. క్రమక్రమంగా అవ్వన్నీ చక్రవర్తిదాకా వెళ్ళిపోయాయి.

ప్రతిష్ఠాన నగరంలో శర్వవర్మ ప్రతిష్ఠ అంతా క్రమక్రమంగా అప్రతిష్ఠ పాలై పోయింది.

శర్వవర్మ ఒకనాటి రాత్రి ఆవిషయంలో బాగా మథనపడి "పుట్టింటికివెళ్ళినా పట్టపురాణి, అడవులుపట్టిపోయినా మహామాత్యుడు ఇంకా నాపైన పగసాధిస్తూనే ఉన్నారు!" అనుకొన్నాడు. ఆరాత్రి అంతా అతనికి తిన్నగా నిద్రపట్టనేలేదు. —సశేషం.

ఆషాఢతగూ

(12 వ-పేజీ తరువాయి)

అరె! ఎప్పుడొచ్చారు? వచ్చినట్లు శ్రీమణి తనతో చెప్పనైనా లేదే! అయినా ఏ సంగతేనా తను చెప్పని స్తేకదా! కోపంతో వచ్చి పడుకొన్నాడాయె. మాట్లాడటానికి వస్తే గైగై చెప్పాడు.

వంటింట్లోంచి మాటలు వినిపిస్తున్నాయి. తాను ఇంకా ఇంటికి రాలేదా అని మామగారు అడుగుతున్నారు. వచ్చి గదిలో పడుకున్నారు నాన్నా అంటూంది మణి. ఇక గోపాలం తప్పని సరిగా లేచి హాల్లోకి వస్తూన్నాడు. అప్పుడే మామగారు కూడా వంటింట్లోంచి వస్తున్నారు. ఇద్దరూ రేడియో దగ్గరే రెండు కుర్చీల్లో కూర్చున్నారు.

"రేడియో ఎలాగుందోయ్?" అని మామగారే ప్రసంగం ఎత్తారు కుశలప్రశ్నలు ముగిశాక.

రేడియో మాట ఎత్తే సరికి గోపాలానికి అభిమానం మళ్ళి తలెత్తింది. "ముచ్చటగా ఉంది" అని ముక్తసరిగా జవాబిచ్చాడు.

"మీ కాలేజీలో కృష్ణమూర్తి అని ఒక లెక్చరరు ఉన్నాడట కాదూ, అతని అన్నగారి స్టోర్సులోనే ఇది తీసికొన్నది.

"కాబట్టి నీ ఓటు నాకే"

ఎన్నికల ప్రచారం జరుగుతోంది. అభ్యర్థి పెద్ద ఉపన్యాస మిచ్చి, "మీ ఓటు నాకే" అంటూ ముగించాడు.

"నువ్వు దేముడివైనా సరే నా ఓటు నీకివ్వను" అన్నాడు శ్రోతలలో ఒక పెంకె ఘటం.

"నేను దేముడినే అయితే, నా నియోజకవర్గంలో అసలు నీకు చోటుండదు" అన్నాడు అభ్యర్థి.

నీతో కూడా పరిచయమేనని చెప్పాడు. చాలా మంచి పెద్దమనిషి, మర్యాదస్తుడూనూ"

"ఓహో అలాగా" అని ఊరుకున్నాడు గోపాలం. కూతురిగారి ప్లాను నెరవేరడానికి తండ్రిగారేనన్న మాట సాయం చేసింది.

"కొత్తల్లుడికి పెండ్లయిన సంవత్సరము ఆషాఢతగూ అని ఇస్తారు ఒక ప్రెజంటు. నాకు ఇది తెస్తే బాగుంటుందని తోచి తీసుకొచ్చాను. నీ మనసుకు నచ్చుతే నాకదే సంతోషం నాయనా'' అంటూ అలుడి ముఖంలోకి ఉత్సుకతతో చూశారు మామగారు.

ఇంతలో, లోపల్నించి హాలుగుమ్మంలో నుంచుని నవ్వుతున్న శ్రీమణివైపు చూసి, మామగారన్న సంగతే మరిచిపోయి, గోపాలం నవ్వుకోలేక పక్కుమనేశాడు. ముసలాయన తెల్లబోతూ కూతురు ముఖం అల్లుడి ముఖం చూసి, సంగతి తెలీకపోయి... వాళ్ళతో పాటు నవ్వేశాడు. ★

విచిత్ర వ్యక్తి

మూలం: మార్క్ ట్వేన్

అనువాదం: నండూరి రామమోహనరావు

వెల రూ. 1-8-0

పోస్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు -1.